17వ
నేటి దినపత్రిక
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,25 డిశంబర్ 2023

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్న్యూస్ :క్రిస్టమస్ పండుగని పురస్కరించుకుని జిల్లాలోని క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ క్రిస్మస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, దయ, కరుణ, ప్రేమ ప్రపంచానికి చాటి చెప్పిన ఏసుక్రీస్తు జన్మదినాన్నిపురస్కరించుకుని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతిఒక్కరూ సహనం, ప్రేమ కలిగి ఉండాలని.. నిస్సహాయులపై కరుణ చూపాలని శతాబ్దాల క్రితమే క్రీస్తు ప్రబోధించారని గుర్తుచేశారు.క్రైస్తవ సోదర,సోదరీమణులందరూ క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ప.గో జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

భీమవరం,మేజర్న్యూస్ : క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.త్యాగం, ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారన్నారు. క్రీస్తు అనుసరించిన మార్గం ఎంతో ఆదర్శమన్నారు. యేసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూతన్నారు. శత్రువులను సైతం క్షమించమని చెప్పిన కరుణామూర్తి యేసు క్రీస్తు అని తెలిపారు. ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని క్రైస్తవ సోదరసోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

ఉల్లాసంగా,ఉత్సాహ పూరితంగా

ఆడుదాం..ఆంధ్ర టోర్నమెంట్ 3-కె రన్

జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డి.మేరీప్రశాంతి జాయింట్‌కలెక్టర్ బి.లావణ్య వేణి,పలువురు ప్రజాప్రతినిధులు

ఏలూరు,మేజర్న్యూస్ : ఆరోగ్యకర సమాజాన్ని కాంక్షిస్తూ ముఖ్యంగా యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఆడుదాం ..ఆంధ్ర క్రీడా సంబరాలు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. డిసెంబర్ 26 నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఆడుదాం.. ఆంధ్ర క్రీడా పోటీలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఆదివారం నిర్వహించిన 3కె రన్‌ను జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు .కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, డిఆర్వో యం.వెంకటేశ్వర్లు ,నగరపాలక సంస్థ కో ఆప్షన్ మెంబర్ ఎస్ఎంఆర్ పెదబాబు, ఈడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఆళ్ల సతీష్‌చౌదరి, జడ్పీ సీఈఓ కె.సుబ్బారావు ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్ కెఖాజావలి,మున్సిపల్ కమిషనర్ ఎస్ .వెంకటకృష్ణ, డిఎస్‌డిఓ బి.శ్రీనివాసరావు, హౌసింగ్‌పీడీకె రవికుమార్,డిఆర్డిఏ పిడిఆర్.విజయ రాజు , ఉద్యానశాఖ డిడి రామ్మోహన్,డి ఎల్ డిఓ లక్ష్మి,డిఎస్ఓ ఆర్ఆర్ రాజు తాహాసిల్దార్లు బిసోమశేఖర్ విజయ్‌కుమార్,ఎంఈఓ సబ్బితి, ఎస్ఐసి శర్మ తదితరులు పాల్గొన్నారు. ఉత్సాహపూరితంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటు 3 కె రన్ వట్లూరు సమీపంలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు నుంచి ప్రారంభమై సత్రంపాడు, సిఆర్ రెడ్డి కళాశాల ,ఆర్టీసి కొత్త బస్టాండ్, జడ్పీ కార్యాలయం మీదుగా ఇండోర్ స్టేడియం చేరుకుంది. ఈ3కె రన్‌లో పెద్దల నుంచి చిన్నారుల వరకు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్‌వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడు తూ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ,క్రీడలనుప్రోత్సహించేందుకు ముఖ్య మంత్రి వైయస్‌జగన్మోహన్‌రెడ్డిఅద్భుతమైన కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ వెలికితీయడమే కాకుండా ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహనకలిగించేందుకుఎంతో దోహదపడతా యన్నారు.గ్రామ,వార్డు సచివాలయ స్థాయి నుంచి 5 దశల్లో పోటీలు నిర్వహించబడతా యన్నారు. జిల్లాలో ఈనెల 26 నుంచి ప్రారంభం కానున్న క్రీడా సంబరాల్లో పాల్గొనేందుకు జిల్లాలో 1,47,000 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. జిల్లాలోని 625 గ్రామ సచివాలయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడా పోటీల నిర్వహణ కోసం 320 ఆట స్థలాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఇందులో క్రికెట్, వాలీబాల్, కోకో, కబాడీ, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించేందుకు 14, 354 టీములను ఏర్పాటు చేసి 7,198 మ్యాచ్ లను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు.

జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభ బయటకు వచ్చేందుకు ఆడుదాం ..ఆంధ్ర కార్యక్రమం మంచి ప్లాట్ ఫామ్ అని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం మానసిక ధైర్యం కలుగుతుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండాలని క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభనువెలికితీసేందుకు ఉద్దేశించ బడిన ఆడుదాం ..ఆంధ్ర క్రీడా సంబరాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తద్వారా క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు జిల్లావ్యాప్తంగా ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు గ్రామ,మండల ,నియోజకవర్గ ,జిల్లా స్థాయిల్లో పోటీలు నిర్వహించబడతాయనితెలిపారు. ఇక్కడ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు.

3కె రన్ విజేతలకు నగదు బహుమతులు ఆడుదాం .. ఆంధ్రా త్రీ కె రన్ లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులనుజిల్లాకలెక్టర్‌వె.ప్రసన్న వెంకటేష్, ,జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ,జాయింట్ కలెక్టర్ బి .లావణ్య వేణి చేతుల మీదుగా ప్రధానం చేశారు. మహిళా విభాగంలో మొదటి బహుమతి ఏలూరుకు చెందిన తిరుమాని లక్ష్మీ హర్ష 14 నిమిషాల 39 సెకన్లు ,ద్వితీయ బహుమతి ఏలూరుకు చెందిన కసక్ గోర్ 14 నిమిషాల 42 సెకన్లు ,తృతీయ బహుమతి గోపన్నపాలెం కు చెందిన వనపాల సత్య పూజిత 16 నిమిషాల 11 సెకన్లు ,పురుషుల విభాగంలో ఏలూరుకు చెందిన దీర్ఘాల విష్ణువర్ధన్ 11 నిమిషాల 38 సెకన్లు,ద్వితీయ బహుమతి గుజుపునేని వెంకట లోకేష్ 11 నిమిషాల 40 సెకన్లు ,తృతీయ బహుమతి మామిడి జయరాజు 15 నిమిషాల 20 సెకన్ల లో తమ గమ్యస్థానాన్ని చేరుకొని విజయం సాధించారు.విజేతలైన మహిళలు ,పురుషులకు ప్రథమ బహుమతిగా మెమెంటో, రూ.15 వేల నగదు, ద్వితీయ బహుమతిగా మెమెంటో రూ.10 వేల నగదు, తృతీయ బహుమతిగా మెమెంటో రూ. 5 వేలు నగదు బహుమతులు ప్రధానం చేశారు.

వంగవీటి రంగా ఆశయాలు చిరస్మరణీయం

విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, వంగవీటి రాధాకృష్ణ

కలిదిండి,మేజర్న్యూస్: ఒక గొప్ప వ్యక్తిని అన్యాయంగా అంతమొందించినంతతేలిక కాదు... వారి ఆశయాలను కాలరాయటం... ఆశయాలు నేటికీ మా గుండెల్లో గుడి కట్టుకుని ఉన్నాయని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. సాయంత్రం కలిదిండిలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణకు వారి కుమారుడు, మాజీ శాసనసభ్యులువంగవీటి రాధా కృష్ణతో కలసి పాల్గొని, విగ్రహ ఆవిష్కరణ చేశారు. వంగవీటి మోహన రంగా అంటే ఒక వర్గానికి,ఒక కులానికి, ఒకమతానికి మాత్రమే పరిమితం కాదు ఆయనను అన్నివర్గాల ప్రజలకుఅన్నివర్గాల మతాల వారికి ఒక ఆరాధ్య దైవముగా భావించి ప్రేమిస్తారు. అభిమానిస్తారని మాజీ శాసన సభ్యులు వంగవీటి రాధాకృష్ణ తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, శాసన సభ్యుల తనయులు దూలం వీరఆది వినయ్‌కుమార్,దూలంవీరశ్యామ్‌ఫణి కుమార్, సర్పంచ్ మసీముక్కుల వెంకటేశ్వరమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులువడుపు రంగారావు, ఏఎంసీ చైర్మన్‌కొల్లాటి సత్యనారాయణ,చిట్టూరి మురళి,పామురవి కుమార్, గుడివాడ ఫణి కుమార్, మంగినేని భాస్కర్, రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైభవముగా హనుమాన్ జయంతి

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ద్వారకాధీశుని ఆలయానికి ఉపాలయమైన పాత సూపర్ బజార్ కూడలి నందు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఆదివారం ఉదయం హనుమాన్ జయంతి ని పురస్కరిం చుకుని ముందుగా దేవాలయ సిబ్బంది ఆలయ పరిసరాలను శు భ్రపరిచి మామిడి తోరణాలు,అరటి బోదెల,విశేష సుగంధభరిత పూలమాలలుతో అలంకరణలు చేశారు.అనంతరం ఆలయ అర్చకులు గోపి స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి ముందుగా ఆగమ పాఠశాల విద్యార్థులు తమలపాకులపై జైశ్రీరామ్ అని రాసిన స్వామివారికి ప్రీతికరమైన తమలపాకులతో విశేష పూజలు జరిపారు.ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుజలు నిర్వహించుకుని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మర్రితిప్పలో జనసేనలో చేరికలు

నర్సాపురంరూరల్,మేజర్న్యూస్ :జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్‌కళ్యాణ్‌ఆశయాలు బొమ్మిడి నాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై మండలం లోనిమర్రితిప్ప గ్రామంలోవైసీపీనుండి పలువురు జనసేనలో చేరారు. సి హెచ్ శ్రీనివాస్, సిహెచ్ రామకృష్ణ, ప్రసాద్, సోకం రాంబాబు,గొర్ల రామకృష్ణ,సూరారంనాగేంద్ర,గొర్ల వెంకటేశ్వరరావు, మన్నె శ్రీను,గొరపర్తి నాగరాజు, తదితరులు వీరిలో ఉన్నారు. దాదాపుగా 200 మంది జనసేనలో చేరినట్లు నాయకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్,కొల్లాటిగోపీకృష్ణ, బందెల రవీంద్ర, వాతాడి కనకరాజు, గుబ్బల మార్రాజు, తిరుమణి సీతామాలక్ష్మి , మైల వసంతరావు, పులపర్తి రాంబాబు, పులి భుజంగరావు, పులపర్తి వంశీ, వట్టిప్రోలు సతీష్ ,గ్రంధి నాని, తిరుమాని పూర్ణ,ఒడుగు ఏసు, బళ్ల హనుమంతు, తిరుమనీ శ్రీరామ్, వడ్డి ఆదినారాయణ, దేసినీడి గంగాధర్, యడ్లపల్లి మహేష్, ఉంగరాల నాగరాజు, ఉలిశెట్టి మూలస్వామి,కొప్పాడ కనకరాజు పాల్గొన్నారు.

క్రిస్మస్‌ను జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి

ఏలూరు,మేజర్న్యూస్: ఇండియా సెక్యులర్ దేశమని, హిందువులకు, ముస్లింలకు, క్రైస్తవులకు సమానంగా సెలవు దినాలు ఉండాలని, తక్షణమే గతంలో లాగా క్రిస్టమస్ పర్వదినాన్ని జాతీయ సెలవు తెలంగాణ ప్రకటించాలని దళిత జేఏసీ జాతీయ కమిటీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.క్రిస్టియన్ భవనం కట్టలేకపోయిన చంద్రబాబు తెలుగుదేశం పార్టీ ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి క్రిస్టియన్ భవనం కట్టకపోగా వైసీపీ ప్రభుత్వం పై విమర్శలు చేయటం దారుణమని వరప్రసా దరావు పేర్కొన్నారు. క్రిస్టియన్ భవనాన్ని ఎక్కడో ఊరుచివరన పెట్టి వారిని అవమాన పరిచిన చంద్రబాబు నాయుడు రాజకీయ పబ్బం గడుపుకున్నాడని ఆరోపించారు. 2019 వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని మతాల వారిని సమానంగా చూస్తున్నారని, హిందువులకు, ముస్లిమ్ లకు అదే విధంగా క్రైస్తవులకు గౌరవ వేతనం ప్రకటించి ప్రతిష్టాత్మకంగా చేస్తున్న ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై విమర్శ తగదని తెలిపారు.

పట్టణంలోబాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

నర్సాపురం,మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ఆదివారం 22 బూత్ ప్రాంతంలో నిర్వహించారు. బూత్ కన్వీనర్ బోరా చిన్నయ మ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.క్లస్టర్ ఇంచార్జ్ కొల్లు పెద్దిరాజు పాల్గొని ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారంటీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.

46,799 మంది రైతుల నుంచి రూ.495.84 కోట్లు విలువైన

2.27 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి

ఏలూరు,మేజర్ న్యూస్: :రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకు అధికప్రాధాన్యమిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియ చేస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏలూరు జిల్లాలో ఖరీఫ్ పంటకు సంబంధించి 5.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని ప్రాథమిక అంచనాగా ఉందన్నారు. 251 ఆర్‌బీకేలు ద్వారా ఇప్పటివరకు 46,799 మంది రైతుల నుంచి రూ.495.84 కోట్లు విలువైన 2.27 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. ధాన్యం విక్రయించిన తర్వాత సొమ్ములు చెల్లించేందుకు నిర్ణీత గడువు 21 రోజులు కాగా కేవలం మూడునాలుగు రోజుల్లోనే రైతులకు ధాన్యం సొమ్ములు చెల్లించడం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు 34,041 మంది రైతుల ఖాతాలకు 367.08 కోట్లు జమయ్యాయని తెలిపారు.

ఈ రెండు మూడు రోజుల్లో సేకరించిన 9,699 మంది రైతులకు సంబంధించి రూ.111.60 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉందన్నారు. త్వరలోనే వారి ఖాతాలకు ధాన్యం సొమ్ములు జమవుతాయని వివరించారు. మిగిలిన రైతుల నుంచి త్వరితగతిన ధాన్యం సేకరణకుసంబంధితఅధికారులకు ఆదేశాలిచ్చినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తేజంగా.. ఉత్సాహంగా రెండోవ రోజు హేలాపురి బాలోత్సవం

కనుల పండుగగా పిల్లల సంబరాలు..

సాంస్కృతిక, అకడమిక్ పోటీలలో పాల్గొన్న వేలాదిమంది విద్యార్థులు..

ఏలూరు,మేజర్ న్యూస్ :హేలాపురి బాలోత్సవం 4వ పిల్లల సంబరాలు రెండవ రోజు ఆదివారం ఏలూరు అమీనా పేట లోని శ్రీ సురేంద్ర బహుగుణ స్కూల్ నందు ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు ఎమ్మెల్సీ షేక్ సాబ్జి స్మారక ప్రాంగణంలో ఉత్తేజంగా.. ఉత్సాహంగా సాగాయి. పెద్ద ఎత్తున సాగిన ఈ పిల్లల సంబరాలు అంబరాన్ని తాకాయి.. పండుగగా సాగిన బాలోత్సవ కార్యక్రమాలకు మంచి స్పందన లభించింది. 60 రకాల కల్చరల్, అకడమిక్ పోటీలు ఒకే గ్రౌండ్ లో జాతరలా సాగాయి..

రెండవ రోజు బాలోత్సవం కార్యక్రమంలో సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ మాట్లాడుతూ అనేక ఉత్సవాలలో సినీ పాటలే ప్రామాణికంగా నృత్యాలు సాగుతున్నాయని, కానీ బాలోత్సవంలో అభ్యుదయ సాహిత్యం ప్రాతిపదికన జానపద, ప్రాచీన కళలు ఆధారంగా నృత్యాలతో పిల్లలు సంబరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రాచీన,జానపద కళలు, సాహిత్యమే నేటి సినీ సాహిత్యానికి మూలాధారమన్నారు.

ఇంకా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ సతీమణి డాక్టర్ మానస, తపన ఫౌండేషన్ చైర్మన్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ఆయన సతీమణి రేణుక, నాగ హనుమాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ టెక్నికల్ డైరెక్టర్ టి భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాంసుందర్ మండల తహసీల్దార్ సోమశేఖర్ మాట్లాడుతూ పిల్లల జీవితంలో బాలోత్సవం మరుపురాని తీపి జ్ఞాపకమని చెప్పారు. ఈ రోజులలో ఆహ్వాన హేలాపురి బాలోత్సవం ఆహ్వాన సంఘం నాయకులుమారుబోయిన కోటేశ్వరరావు, జె.సత్యనారాయణ రాజు, వి. వెంకటేశ్వరరావు, పి.మంగరాజు, మజ్జి కాంతారావు, దేవేంద్ర, కోట రవికుమార్, విజయలక్ష్మి, మోహిని, భారతి, నీలిమ, గంగాభవాని, శారద తదితరులు పాల్గొన్నారు.

జానపదాలకు విశేష ఆదరణ..

బాలోత్సవం పిల్లల సంబరాల పోటీలలో జానపద నృత్య పోటీలకు విశేష ఆదరణ లభించింది. జానపద నృత్య పోటీలలో విద్యార్థులు పాల్గొని చూపరులను ఆకట్టుకున్నారు. పల్లె వాతావరణంతో కూడిన పాటలు,లంబాడి జానపద నృత్యం, దేశభక్తి భావాలతో ఉన్న పాటలు జానపద నృత్య రూపంలో పిల్లలు చక్కగా ప్రదర్శించారు. లఘు నాటికలు దేశ భక్తిని ప్రేరేపించే అంశాలు, కుటుంబ వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న పాచ్చాత్య నాగరికత ప్రభావాలకు భిన్నంగా నేటి తరానికి అవసరమైన అభ్యుదయ అంశాలతో కూడిన లఘు నాటికలు ప్రదర్శన ఆకట్టుకుంది. ఏకపాత్రాభినయం, కోలాట నృత్యాలు, అభ్యుదయ పాటలు, విచిత్ర వేషధారణ, శాస్త్రీయ నృత్యం వంటి కల్చరల్ పోటీలు, మట్టి బొమ్మల తయారీ,క్విజ్, మెమొరీ, కథలు చెప్పడం వంటి అకడమిక్ పోటీలు పెద్ద ఎత్తున సాగాయి. రెండవ రోజు పోటీలలో దాదాపు 5 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు పరిశీలించిన కమిషనర్

నర్సాపురం, మేజర్న్యూస్ : ఎన్నో ఏళ్లసమస్యకు మున్సిపల్ అధికారులు పరిష్కారం చూపించారు. కుళాయి చెరువు వెనక, వైపువున్న డ్రైనేజీ అవుట్లెట్ పూడిపోయి, నీరు వెళ్లక,వర్షం వచ్చినపుడు టౌన్ లో చాలా ప్రాంతాల్లో రోడ్డు పై నీరు నిలిచేది. మురుగునీరు గోదావరిలోకి వెళ్లే ప్రాంతం పూడిపోయి ఉండటంతో పల్లపు ప్రాంతాలు ముంపునకు గురయ్యేవి. చిన్నపాటి వర్షానికి ఎందుకు పంపు గురవుతున్నాయి అనేదానిపై మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు దృష్టి సారించారు. అవుట్ లెట్ క్లీన్ చేయడానికి వెళ్ళేమార్గం కూడా లేదు.సమస్య ఉన్న ప్రాంతాన్ని గుర్తించిపరిష్కారం చూపించారు. 70చైన్ మిషన్‌తో దారి ఏర్పాటు చేయించారు.

దీనివల్లవల్ల క్లీనింగ్ చేసుకునే వీలు కలిగింది. ఆదివారం జరుగుతున్నపనులనుకమిషనర్ పరిశీలించారు.గోదావరి గట్టు వద్ద అవుట్ లెట్ 5 అడుగుల నుండి 15 అడుగుల వెడల్పు చేసారు. ఇప్పుడు డ్రైన్ వాటర్ సులభంగా వేగంగా వెళ్ళే వీలు కలిగిందని కమిషనర్ తెలిపారు. మరో రెండు రోజుల్లో పని పూర్తిస్థాయిల వుతుందని ఆయన అన్నారు.

చిన్న వెంకన్న ధనుర్మాస గ్రామోత్సవం

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: ప్రముఖపుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఉదయ దేవేరులతో కలిసి తొలక్కం వాహనంపై ఆదివారం పురవీధుల్లో అట్టహాసంగా ఊరేగారు. ధనుర్మాస ఉత్సవాలు పురస్కరించుకొని జరిగిన ఈ సేవ భక్తులకు అత్యంత నేత్రపర్వంమైంది.ముందుగా ఆలయంలో ప్రత్యేక వాహనంపై స్వామి అమ్మవార్లు గోదాదేవి ఉత్సవమూర్తులను నుంచి ఆలయ అర్చకులు ప్రత్యేక అలంకారాలు చేశారు. ఆ తర్వాత హారతులు సమర్పించి, భక్తుల గోవిందనామ స్మరణలు, మేళతాళాలు, మంగళ వాయిద్యాల, అశ్వము, గజలక్షి సేవల నడుమ ఆలయ ప్రధాన గోపురము మీదుగా శ్రీవారి వాహనం తిరువీధులకు పయన మైంది. భక్తులు టెంకాయలు సమర్పించి హారతులు తీసుకున్నారు. అనంతరం స్థానిక ధనుర్మాసం మండపంలో శ్రీవారు అమ్మవార్లను ఉంచి అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు.ఆ తర్వాత భక్తజనులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఈదరలో మాజీ ఎమ్మెల్యే డా.చిన్నం సహకారంతో క్రికెట్,వాలీబాల్ కిట్లు పంపిణీ

ఆగిరిపల్లి,మేజర్న్యూస్: మండల పరిధి ఈదర గ్రామంలో నూజివీడు మాజీ శాసనసభ్యులు డా,చిన్నం రామకోటయ్య సహకారంతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మద్దతు దారులు పోలిశెట్టి పూర్ణచంద్రరావు, బడుగు వెంకట్, నల్ల వరప్రసాద్ల చేతుల మీదుగాక్రీడాకారులకు కిట్లు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల యువకులు, క్రీడాకారులకుపట్ల చిన్నం ప్రోత్సాహం చాలా ఆనందంగా ఉన్నదని అన్నార. యువకులు, క్రీడాకారులు ఆయనకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోరాజేష్ రామకృష్ణ ప్రవీణ్ షాలేం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

మండలంలో ప్రతి చర్చికు కేకులు పంపిణీ : టిడిపి నాయకులు అట్లురి రవీంద్ర

ఆగిరిపల్లి మేజర్ న్యూస్: క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి చర్చికు కేకులు పంపిణీ చేస్తున్నట్లు నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అట్లూరి రవీంద్ర తెలిపారు. ఈ పంపిణీల లో భాగంగా ఆదివారం చొప్పరమెట్ల గ్రామ ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ చర్చికు కేకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పరమెట్ల గ్రామ సర్పంచ్ కూరాకుల సరళ, టిడిపి గ్రామ అధ్యక్షులు కూరాకుల సాంబశివరావు ఈ సందర్భంగా అట్లు రవీంద్ర కు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. రాజబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రతి మనిషి జీవితంలో బాల్యం ఒక బాలోత్సవం

ఎమ్మెల్సీ సాబ్జి లేకపోవడం తీరని లోటు
బిజెపి నేత గారపాటి, సినీగేయ రచయిత అనంత శ్రీరామ్

ఏలూరు, మేజర్ న్యూస్: ఏలూరులో నిర్వహిస్తున్న హేలాపురి బాలోత్సవం 4 పిల్లల సంబరాలలో సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ పాల్గొని సందడి చేశారు. ఏలూరులోని అమీనా పేటలోని శ్రీ సురేంద్ర బహుగుణ స్కూల్ ఆవరణలో రెండో రోజు నిర్వహించిన బాలోత్సవంలో పెద్ద సంఖ్యలో బాలబాలికలు ఉత్సాహంగా పలు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ హాజరయ్యారు. కోలాటం, విచిత్ర వేషధారణ, దేశభక్తి అభ్యుదయ గీతాలాపన, ఏకపాత్రాభినయం, లఘు నాటిక వంటి వివిధ అంశాలపై నిర్వహిస్తున్న పోటీలను అనంత శ్రీరామ్, గారపాటి చౌదరి తిలకించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో గారపాటి చౌదరి మాట్లాడుతూ హేలాపురి బాలోత్సవ వేళ సమాజహితం కోరే మంచి వ్యక్తి ఎమ్మెల్సీ షేక్ సాబ్జి వంటి వారు లేకపోవడం తీరనిలోటు అని మనం మంచి ఆత్మీయున్ని కోల్పోవడం జరిగిందని అన్నారు. హేలాపురి బాలోత్సవంలో సందేశాత్మక నృత్యా ప్రదర్శనలు, సినిమా పాటలకు తావు లేకుండా అభ్యుదయ గీతాలు ఆలపించే విధంగా బాలబాలికలకు మంచి వాతావరణంలో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి మనిషి జీవితంలో బాల్యం ఒక బాలోత్సవం అని అన్నారు. హేలాపురి బాలోత్సవ కమిటీ చేసే ప్రతి మంచి పనికి తపన ఫౌండేషన్ తరపున తమ వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు. సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే రీతిలో అభ్యుదయ గీతాలు, ప్రకృతిని ఆరాధించే కళారూపాలతో బాల బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా పోటీలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. విద్యార్థుల కోరిక మేరకు స్వయంగా పాట పాడి అందర్నీ అలరించారు. రెండో రోజు బాలోత్సవాలకు ఏడు మండలాల్లోని 150 స్కూల్స్ నుండి దాదాపు నాలుగు వేల మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి గారపాటి రేణుక, ఆలపాటి నాగేశ్వరరావు, గుడిపాటి నరసింహారావు, శ్రీమతి నిర్మల, షేక్ ముస్తఫా అలీ, జై ఆనంద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

26న ఆడుదాం - ఆంధ్ర మారధాన్

భీమవరం, మేజర్ న్యూస్: భీమవరం అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి అంబేద్కర్ చౌక్ వరకు డిసెంబర్ 26 మంగళవారం"ఆడుదాం ఆంధ్రా" మారథాన్ నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విన్నూతన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరిట ఆటల పోటీలను ఈనెల 26 నుండి 47 రోజులపాటు జరిపేందుకు వేడుకలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రీడలు ద్వారా మంచి ఆరోగ్యం, శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ ప్రాంతాల్లోనూ ఈ క్రీడల ద్వారా పేద ప్రజల్లో ఉన్న క్రీడా స్ఫూర్తిని రగిలించి ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడం లక్ష్యంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ క్రీడలను నిర్వహించేందుకు పంచాయతీరాజ్ శాఖ, మున్సిపాలిటీలు, విద్యాశాఖ, స్పోర్ట్స్ అథారిటీస్ నాలుగు శాఖలను కలిపి సమన్వయం పరిచినట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మంగళవారం ఉదయం 7.00 గంటలకు మారథాన్ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ మారథాన్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. మారథాన్ అనంతరం లూథరన్ గ్రౌండ్స్ నందు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను లాంచనంగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

కొప్పర్రులో పొట్టి శ్రీరాములుకు నివాళి

నర్సాపురం రూరల్,మేజర్న్యూస్: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శం కావాలని ఎంపిటిసి పత్తి లక్ష్మీ సంపూర్ణ అన్నారు. ఆదివారం కొప్పర్రు గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరాములు జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని, ప్రస్తుత సమాజానికి త్యాగమూర్తుల జీవిత గాధలు తెలియటం లేదని, ప్రభుత్వాలు ఇటువంటి వారి జీవిత చరిత్రలను విద్యార్థులకు తెలిపేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈకార్యక్రమంలోపోలిశెట్టి రమేష్,చినమిల్లి వీరబాబుతదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ఏలూరు, మేజర్ న్యూస్: వినియోగదారుల హక్కులపై అందరికీ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వినియోగదారుల కమీషన్ మెంబర్ సురేష్ కుమార్ తెలిపారు. ఏలూరు తూర్పువీధిలో ఆదివారం నందు ఫ్రెండ్స్ అసోసియేషన్ మరియు కామన్ మేన్ రైట్స్ ఫోరం ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవము నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వినియోగదారుల హక్కులు మరియు బాధ్యతలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, వినియోగదారులు ప్రతివస్తువు కొనుగోలుకు, సేవలకు తప్పనసరిగా బిల్లు తీసుకోవాలని, వినియోగదారులకు ఇబ్బందులు కలిగినపుడు జిల్లా వినియోగదారుల కమిషనను ఆశ్రయించి సత్వర న్యాయం పొందగలరని సూచించారు. వినియోగదారులకు ఇబ్బంది కలిగినప్పుడు వ్యక్తిగతంగా కమిషన్‌ను ఆశ్రయించవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో కామన్ మేన్ రైట్స్ ఫోరం ఫౌండర్ అడ్వకేట్ నిమ్మల జ్యోతికుమారి మాట్లాడుతూ వినియోగదారుల చట్టం గురించి అందరూ తెలుసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ కామన్ మేన్ రైట్స్ ఫోరం సభ్యులు, స్థానికులు, జిల్లా వినియోగదారుల ఫోరం కమీషన్ సూపరిండెంట్ పార్థసారథి రెడ్డి, డాక్టర్ సాయి మురళి పవన్ కుమారి తదితరులు పాల్గొన్నారు .

కొవ్వొత్తులతో అంగన్వాడీల నిరసన

భీమడోలు,మేజర్న్యూస్ : భీమడోలులో అంగన్వాడీలు ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఆదివారం సాయంత్రం భీమడోలు పురవీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు పాల్గొన్నారు.

కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆక్యుపంక్చర్ శిబిరం

నర్సాపురం,మేజర్న్యూస్ :ప్రాచీన ఆక్యుపంక్చర్ వైద్యానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్యులు కొండా శ్రీధర్ అన్నారు. ఆదివారం స్థానికఅమరేశ్వరస్వామి ఆలయంలో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత ఆక్యుపంక్చర్ (సూది) వైద్య శిబిరాన్ని శ్రీధర్ ప్రారంభించి మాట్లాడారు. ఎటువంటి మందులు, ఇంజక్షన్లు, ఆపరేషన్లు అవసరం లేకుండా రోగాలను తగ్గించడమే ఆక్యుపంక్చర్ వైద్య లక్షణమన్నారు. శరీరంలో వివిధ భాగాలకు సరైన పరిమాణంలో, సరైన సమయంలో సరిపడేంత శక్తి చేరకపోయిన ఏదైనా ఒక భాగంలో ఎక్కువ శక్తి నిల్వ ఉన్న వివిధ రకాల వ్యాధులు వస్తాయన్నారు. వాటిని సూది వైద్యంతో అవయవాల్లో అసమానంగా ఉన్న ప్రాణశక్తిని సమానంగా చేయడంతో వ్యాధులను నివారించవ చ్చునన్నారు. ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం, పలు వ్యాధుల నివారణకు చిట్కాలు తదితర వాటి పై శ్రీధర్ అవగాహన కల్పించారు. ఆక్యుపంక్చర్ వైద్య శిబిరంలో శ్రీధర్‌తో పాటు శారద, సౌమ్య లు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫౌండేషన్ కోశాధికారి కొండా జయలక్ష్మి, మాజీ కౌన్సిలర్స్ తిరుమాని శశిదేవి, అరెటి వేణు, సందక సురేష్, కొవ్వలి రామ్మోహన్ ఫాలోవర్స్ సంకు భాస్కర నాయుడు, మల్లాడి మూర్తి, నంద్యాల బాబు, బర్రె మురళీ, భోగిరెడ్డి ముత్యం, నిమ్మకాయల బాబ్జీ, నండా రామకృష్ణ, పంజా దినేష్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

పెదవేగి మేజర్ న్యూస్:కనీస వేతనం 26000 ఇవ్వాలని 13వ రోజు పెదవేగి మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్స్ రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో హామీలను అమలు చేయాలని తెలంగాణ%తీ% కంటే అదనంగా వెయ్యి రూపాయలు వేతనం ఇస్తానన్న వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని జే గోపి పి ప్రసాద్ డిమాండ్ చేశారు మహిళా సాధికారత గురించి మాట్లాడే వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు లక్ష మూడు వేల మంది మహిళల సమస్యలను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారని బడ్జెట్లో అదనంగా 400 కోట్లు కేటాయిస్తే ముఖ్యమంత్రి హామీ అమలు చేయొచ్చని తెలియజేశారు కార్పొరేట్ కంపెనీలకు వేలకోట్లు దోచిపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కష్టపడి శ్రమటోడ్చే అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయడానికి ముందుకు రావడంలేదని విమర్శించారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని కోరారు మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చిస్తున్నామని ఏడాది కిందట ప్రకటించిన నేటికీ అమలు కాలేదని అన్నారు లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని కోరారు అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలను ఉద్యోగ సంఘాలను కలుపుకొని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రిలే నిరాహార దీక్షల శిబిరానికి మీ బేబీ రాణి, టి కృష్ణవేణి, కె నిర్మల నాయకత్వం వహించారు.

భూహక్కుల చట్టం రద్దుకై ప్రజా పోరాటం అవసరం - పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు,మేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజల ఆస్తులకు భద్రత లేని 512 జీవో భూ హక్కుల చట్టం రద్దుకై ప్రజా పోరాటం అవసరమని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన కార్యాలయంలో ఆదివారం భూ హక్కుల చట్టం రద్దు కోరుతూ నరసాపురం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నిమ్మలకు సంఘ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ చట్టం అమలుతో ప్రజలకు గలిగే నష్టాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ భూ హక్కుల చట్టం అమలు వలన తరతరాల నుంచి, ముత్తాతల నుంచి ఉన్న ఆస్తులపై ప్రజల హక్కు కోల్పోడమే అన్నారు. ప్రజల ఆస్తులను ప్రభుత్వం తన చేతిలోకి లాక్కొని అమ్మకానికి, తాకట్టుకు పెడుతుందని ఆరోపించారు. ఈ చట్టంతో ఆస్తుల పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్ డీడ్, అడంగల్లు ఇలా 20 రకాలు రద్దు అవుతాయి అన్నారు. మన ఆస్తిని నిరూపించుకోవాలంటే రెండు సంవత్సరాల లోపు జిల్లా స్థాయిలో ట్రిబునల్ కోర్టు, రాష్ట్రస్థాయిలో ట్రిబ్యునల్ కోర్టు, చివరగా హైకోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉంటుందని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. ట్రిబ్యునల్ కోర్టుల్లో రెవిన్యూ అధికారులే ఉంటారని, అందువల్ల ప్రభుత్వానికే అనుకూలంగా ఉంటుందన్నారు. మన ఆస్తి ఉందో లేదో ఆన్లైన్లో ప్రతిరోజు చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, రెండేళ్లు గడువు దాటితే కోర్టుకెళ్లే పరిస్థితి ఉండదు అన్నారు. నేడు ప్రభుత్వ వ్యవస్థలన్నీ నిర్వీర్యం అవుతున్నాయి అంటే కొంతమంది ఐఏఎస్ ఐపీఎస్ లేనని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. తాను ప్రజా సమస్యలపై కలెక్టర్, ఎస్పీకి ఫోన్ చేస్తే ప్రతిపక్ష ఎమ్మెల్యేనని ఎత్తరని ఇక సామాన్యుడి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాల న్నారు. ఇటువంటి ప్రజా సమస్యపై నరసాపురం న్యాయవాదుల సంఘం ముందుకు రావడం అభినందనీయమన్నారు. భూ హక్కుల చ ట్టం వలన న్యాయవాదులు, ప్రభుత్వానికి సంబంధించిన సమస్య కాదని ప్రజలకు ప్రభుత్వానికి సంబంధించిన సమస్యగా ప్రజలు స్పందించి పోరాటం చేయాలన్నారు. ఈ సమస్యను టిడిపి, జనసేన అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే రామానాయుడు హామీ ఇచ్చారు

చిన్నారుల్లో సాంస్కృతిక పోటీ స్ఫూర్తి పెంపొదించడానికి బాలోత్సవం దోహదం

ఏలూరు, మేజర్ న్యూస్ : చిన్నారులలో సాంస్కృతిక పోటీ స్ఫూర్తి బాల్యం నుండే పెంపొందించడానికి హేలాపురి బాలోత్సవాలు ఎంతగానో దోహద పడతాయని జిల్లా కలెక్టర్ వె .ప్రసన్న వెంకటేష్ సతీమణి డాక్టర్ మానస పేర్కొన్నారు. ఏలూరు శ్రీ సురేష్ చంద్ర బహుగుణ (పోలీస్) స్కూలు లో హేలాపురి బాలోత్సవం కార్యక్రమంలో రెండో రోజైన ఆదివారం డాక్టర్ మానస తమ ఇద్దరు అమ్మాయి లతో, హేలాపురి బాలోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరు ఇరువురు మట్టి బొమ్మల సబ్ జూనియర్స్, విచిత్ర వేషధారణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో డాక్టర్ మానస మాట్లాడుతూ హేలాపురి బాలోత్సవాలు గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నరన్నారు. బాల్యం నుండే చిన్నారులకు పోటీ స్ఫూర్తి పెంపొదించడానికి హేలాపురి బాలోత్సవాలు లాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 157 స్కూలుకు సంబంధించిన బాలబాలికలు పాల్గొనడం సంతోషం ఇచ్చిందని తెలిపారు. కోవిడ్ కారణంగా ఇంటికే పరిమితమైన పిల్లల్లో ఈ కార్యక్రమం ద్వారా వారికి మంచి ఉత్సాహము, మానసిక ఉల్లాసము కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి తల్లితండ్రులు వారి పిల్లలకు మంచి తర్ఫీదు ఇచ్చి వారి చిన్నారులను ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి మంచి ప్రోత్సాహం ఇచ్చారని, ఇదే ప్రోత్సాహాన్ని ప్రతి కార్యక్రమంలోనూ వారి చిన్నారులను పాల్గొనే లాగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం తిలకించి నందుకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు.
ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను చిన్నారులకు ఏర్పాటు చేసి వారి మానసిక ఉల్లాసానికి అందరూ పాత్రులు అవ్వాలని అన్నారు. ఇంత ఆనందభరితంగా జరిపించిన హేలాపురి బాలోత్సవ కమిటీ వారికి, జిల్లా విద్యాశాఖ అధికారి, ఉపాధ్యాయులు,పోలీసువారు ,అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమానికి ముందుడాక్టర్ మానస బాలల ప్రదర్శించే కళారూపాలైన బాలల ఫ్యాన్సీడ్రెస్, లఘునాటిక, అభ్యుదయ దేశభక్తి గీతాలాపన సోలో, శాస్త్రీయ నిత్యం,ఇంగ్లీషు రైమ్స్, లను తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాంసుం దర్, తాసిల్దార్ సోమశేఖర్, బాలోత్సవం ఆహ్వాన సంఘ అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మ్యూజియం వి ఆర్ కృష్ణారావు, నిర్వాహక కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, ఆహ్వాన సంఘ ఆఫీస్ బేరర్స్ స్నేహితుల వై ఆనంద్ నాయుడు, శ్రీహరికోటి, ఎస్ కస్తూరి రావ్,పి. శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, పి సూర్యప్రకాశరావు తపన ఫౌండేషన్ చైర్మన్ తపన చౌదరి, సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ , బాల బాలికలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నూతన భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి - న్యాయవాదుల ర్యాలీ

నరసాపురం, మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూహక్కు ల చట్టం(యాక్ట్ 27/2023)ను రద్దు చేయడానికి కృషి చేయాలని తెలుగు దేశం శాసనసభా పక్ష ఉపనాయకులు,పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు కు న్యాయవాదులు విజ్ఞప్తి చేసారు. ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ గత కొన్ని రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న నరసాపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఆదివారం పాలకొల్లు ర్యాలీ గా వెళ్ళి ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు పోలిశెట్టి రఘురామారావు, చల్లా దానయ్య నాయుడు, మోచర్ల సత్యకృష్ణ, ఎం.ఎస్.ఎస్. వి.రమణ, గన్నాబత్తుల వల్లభరావు, కొత్తపల్లి రమేష్, ఆర్.జి.కుమార్ మాట్లాడుతూ ఈ చట్టం వల్ల ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేసారు. భూముల యాజమాన్యానికి సంబంధించిన వివాదాల పరిష్కారం ప్రభుత్వం నియమించే రెవిన్యూ అధికారులకు అప్పగిస్తే రాజకీయ ప్రాబల్యం పెరుగుతుందన్నారు. భూవివాదాల పరిష్కారం సివిల్ కోర్టుల పరిధి నుండి తప్పించినట్లయితే ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. అందువల్ల ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించే ఈ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. దీనిపై చేస్తున్న ఆందోళన కు ప్రజల సహకారం చాలా అవసరమన్నారు. తాను కూడా ఈ ప్రజా వ్యతిరేక చట్టం పై తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు విన్నా సూర్య ప్రకాష్, పూరెళ్ల శ్రీనివాస్,చేగొండి బాలాజీ, కె.అమరేశ్వర రావు, కురెళ్ళ సోమశేఖర్, దొంగ సుభాష్ బాబు, అందే మణి,కొప్పినీడి చిట్టి పద్మజ, ఓసూరి జ్యోతి మాంగళ్య, కంభాల స్వర్ణ, కురెళ్ళ అనూష, కొప్పర్తి శిరీష, ఉల్లంపర్తి సత్యనారాయణ, గోడి సత్యనారాయణ, చెన్నూరి వెంకటేశ్వరరావు, అందే రాజా, చెన్నాప్రగడ నూతన్ కుమార్, చెన్నాప్రగడ రామచంద్రమూర్తి, కొమ్ముల నారాయణ మూర్తి, ఆకుల సుబ్రహ్మణ్యం, మల్లిపూడి మోహన్, ముత్యాల వెంకట సుబ్బారావు, కొప్పర్తి వెంకట్, న్యాయవాదుల గుమస్తాల సంఘం నాయకులు కర్రీ హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి : సిఐటియు డిమాండ్

పెదవేగి, మేజర్ న్యూస్: పంచయతీ కార్మికుల సమ్మె రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా డిసెంబర్ 28వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే పంచాయతీ కార్మికులు చేపట్టే ధర్నాలో కార్మికులందరూ పాల్గొనాలని సిఐటియు నాయకులు జయ గోపి, పి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు పెదవేగి మండలం పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు సమావేశం పి ప్రసాద్ అధ్యక్షతన పెదవేగిలో జరిగింది ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీల ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు నెలల తరబడి పంచాయతీ వర్కర్లకు వేతనాలు చెల్లించడం లేదని పస్తులతో వారి కుటుంబాలు గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు చాలీచాలని వేతనాలతో పెరిగిన ధరలకు అర్థాకలతో జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని మున్సిపల్ వర్కర్స్ తో సమానంగా హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని పంచాయతీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు పంచాయతీ పరిధిలో పనిచేసే కార్మికులకు చెత్త ఎత్తేందుకు బుట్టలు చెప్పులు వగైరా సామగ్రి కూడా ప్రభుత్వం అందజేయడం లేదని విమర్శించారు ఎప్పటికైనా పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులందరినీ ఐక్యం చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు ఈ సమావేశంలో జి సుబ్బారావు, టి గంగరాజు బి గంగాధర్ రావు, కే బాబురావు, కె రవి తదితరులు పాల్గొన్నారు.

మాంటిసోరిలో తల్లి దండ్రులకు అవగాహనా సదస్సు

పాలకొల్లు, మేజర్ న్యూస్: 2024,25 విద్యా సంవత్సరం నుండి పాలకొల్లు మాంటిసోరి స్కూల్ నందు లీడ్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ వారి సహకా రంతో ప్రారంభించనున్న అడ్వాన్సుడ్ లెర్నింగ్ సిస్టంను కు సంబంధించి , విద్యార్థులు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, ఆదివారం స్కూల్ ప్రాంగణంలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. లీడ్ ఎడ్యుకేషనల్ సొల్యూషన్స్, భారతదేశంలో సుమారు 9 వేల స్కూల్స్ కి అడ్వాన్సుడ్ టెక్నాలజీ అందిస్తూ, ఎల్సిడిలు, టాబ్స్ సహకారంతో ఈ– లెర్నింగ్ క్లాసులు నిర్వహిస్తున్న సంస్థ. ఈ సంస్థ తరపున స్టేట్ హెడ్ కుమారి స్వప్న , అసోసియేట్ హెడ్ రెహమాత్, రీజనల్ ఇన్చార్జి చరణ్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధునిక శిక్షణ విధానాలలో వస్తున్న అనేకమైన మార్పుల్ని, అంది వస్తున్న టెక్నాలజీ సహకారంతో, వీలైనంత సులభంగా అర్థం చేసుకోవడంలో గాని, లోతుగా విషయాన్ని అధ్యయనం చేయడానికి గాని, ప్రపంచవ్యాప్తంగా సమకాలీనంలో జరుగుతున్న విషయాల పట్ల అవగాహన పెంచుకోవడంలో గాని, పరిపూర్ణమైన వ్యక్తులుగా ఎదగడానికి, ఈ విద్యా విధానం ఎంతగానో దోహదపడుతుందని వారు సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ మాట్లాడుతూ పాలకొల్లులో ఉన్నస్కూల్స్లో మొట్టమొదటిసారిగా పాలకొల్లు మాంటిసోరిలో ఈ ఆధునికమైన, టెక్నాలజీని ప్రవేశప